www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 25 అక్టోబర్ 2024

5




కోనసీమ

జిల్లా విద్యాశాఖాధికారిగా షేక్ సలీం బాషా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారిగా షేక్ సలీం బాషా నియమితులైయారు. ఇప్పటి వరకు ఇక్కడ డిఇఒ గా పని చేస్తున్న ఎం.కమల కుమారి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా దూబిచర్ల డైట్ కళాశాల ప్రిన్సిపల్ గా పూర్వపు శాఖకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న షేక్ సలీం బాషా జిల్లాకు నూతన విద్యాశాఖాధికారిగా బదిలీ అయినట్లు గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీపై వస్తున్న డిఇఒ త్వరలో భాధ్యతలు చేపట్టనున్నారు.


షేక్ సలీం బాషా

అమ్మకు కడుపు కోత

- నో.. నార్మల్ డెలివరీ.. రెడీ టు సిజేరియన్
- ఇదీ ప్రయివేటు ఆసుపత్రుల నినాదం
- బిడ్డ అడ్డం తిరిగిందంటూ కామన్ డైలాగ్
- కాసుల కోసం వైద్యుల కుక్కుర్తి
- ఒక్కో కడుపు కోతకు రూ.40 నుంచి 50వేలు



ప్రజాశక్తి - రాజోలు

కొందరు నొప్పులు భరించలేమని.. ప్రసవ వేదన పడలేమని సిజేరియను సిద్ధమవుతున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రయివేటు ఆసుపత్రులు సాధారణ ప్రసవానికి అవకాశం ఉన్నా వివిధ కారణాలు చెప్పి సిజేరియన్లు చేసేస్తున్నారు. సాధారణ ప్రసవానికి రూ.25వేలు బిల్లు వేస్తే, సిజేరియన్‌కు రూ.40 వేల నుంచి రూ.80వేల వరకూ వసూలు చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రయివేటు ఆసుపత్రుల్లో 2022-24లో 35,543 కాన్పులు జరిగితే అందులో 30,391 సిజేరియన్లు జరగడం గమనార్హం.

రాజోలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి జనవరి నుంచి సెప్టెంబర్ మధ్యలో 294 మంది గర్భిణులు కాన్పుల నిమిత్తం వచ్చారు. వీరిలో 159 మందికి సిజేరియన్లు చేశారు. రాజోలు ఐసిడిఎస్ క్లస్టర్ పరిధిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 997 మంది బాలింతలు ఉన్నారు. వీరిలో 80 శాతం మంది బాలింతలు సిజేరియన్లు చేయించుకున్నారు. క్లస్టర్ పరిధిలో ప్రస్తుతం 962 మంది గర్భిణులు ఉన్నారు.

ప్రయివేటు ఆస్పత్రుల యాజమాన్యాలు మంచినీళ్ల తాగినంత సులువుగా గర్భిణులకు ఆపరేషన్లు చేస్తున్నారు. బిడ్డ అడ్డం తిరిగినా, తల్లి ఆరోగ్యం బాగా లేకున్నా.. కొన్ని విపత్కర పరిస్థితుల్లో ఆపరేషన్ చేయాలి. సహజ సిద్ధంగా కాన్పు జరిగితే తల్లికీ, పుట్టిన బిడ్డకు భవిష్యత్తులో ఎలాంటి అరోగ్య సమస్యలు తలెత్తవు. అదే సిజేరియన్ జరిగిన తల్లుల విషయానికి వస్తే శరీరంలో ఉండాల్సిని శక్తిని కోల్పోతారు. చిన్న వయస్సులోనే ఏపని చేయలేక నిస్సహాయులుగా ఉంటారు. బరువులు ఎత్తడం వంటి పనులకు దూరంగా ఉండాల్సి ఉంటుంది.

ప్రయివేటులో 80శాతానికి పైగా సిజేరియన్లే..

జిల్లాలో 225 ప్రయివేటు ఆస్పత్రులు ఉన్నాయి. దాదాపు అన్నింటిలోనూ సిజేరియన్లు చేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఎప్పుడో ఒకసారి నార్మల్ డెలివరీ చేస్తూ.. మిగతా రోజుల్లో సిజేరియన్లు చేస్తున్నారు. జిల్లాలోని ప్రయివేటు ఆస్పత్రుల్లో 2022 నుంచి ఇప్పటి వరకు 5,152 సాధారణ ప్రసవాలు జరుగగా, 30,391 సిజేరియర్లు చేశారు. ప్రతి పది ప్రసవాల్లో ఎనిమిది మందికి సిజేరియన్ చేస్తున్నారు.. సాధారణ ప్రసవాలే చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నా ఆస్పత్రుల నిర్వాహకులు మాత్రం పట్టించుకోవడంలేదు.

సిజేరియన్‌లతో సంపాదన

సాధారణ కాన్పుల్లో ఎలాంటి ఆధునిక సాంకేతిక వైద్య శాస్త్రాలను ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ అవసరం ఉన్నా ఖర్చు తక్కువ గానే ఉంటుంది. కానీ సులభంగా ప్రసవం జరుగుతుందనో లేదా డబ్బు సంపాదన మీద ఆశ కలిగి నూటికి తొంబై శాతం ప్రయివేటు ఆస్పత్రుల్లో సిజేరి యన్‌ల ద్వారానే ప్రసవం చేస్తున్నారు. ఒక్కో ప్రసవానికి రూ.35 నుంచి రూ.50వేల వరకు తీసుంటున్నారు. అదృష్టవశాత్తు నార్మల్ డిలెవరీ జరిగినా ఆపరేషన్ థియేటర్ ఖర్చు, మత్తుమందు ఖర్చు, డాక్టర్ ఫీజు అంటూ రూ.20 వేల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.

ప్రసవం సమయంలో బెదిరింపులు

బిడ్డ బయటి ప్రపంచాన్ని చూడాలి అంటే 9వ నెలల సమయం పడుతుంది. కానీ కొందరు మహిళలు అంతకంటే ముందు కూడా డెలివరీ అవుతారు. సిటి స్కాన్, చెకప్‌లు అంటూ వైద్యులు డబ్బులు దండుకున్న తరువాత చివరికి ఓ తేదీ ఇస్తారు. ఆ తేదీలోపు లేదా ఆ తేదీ తరువాత అయినా నొప్పులు వచ్చాయంటే కంగారుగా తల్లిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్తారు. అలా నొప్పులతో గర్భిణి ఆసుపత్రి మెట్లు తొక్కిందంటే చా లు ప్రయివేటు డాక్టర్లకు పండగే. సుఖ ప్రసవం అ య్యే అవకాశాలు ఉన్నా సిజేరియన్ చేసి డబ్బులు దండుకోవడానికి తెగపడతారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలతో మాత్రం ఆడుకుంటారు. వారి అమాయక త్వాన్ని ఆసరా చేసుకుని వేల డబ్బులు దండుకుం టున్నారు. కొద్దిగా చదువుకున్న వారు అయి ఉండి.. వైద్య శాస్త్రం గురించి తెలిసి ఉన్న వారితో మాత్రం జాగ్రత్తగా వ్యవహరిస్తారు. 'బిడ్డ అడ్డం తిరిగింది.. సిజేరియన్ చేయాలి.. చెప్పండి ఏమంటారు..? మళ్లీ ఏమైనా అయితే మాకు తెలీదు.. లేదంటే వేరే ఆ స్పత్రికి తీసుకెళ్లండి' అంటూ బెదిరింపులకు గురిచేస్తారు. దిక్కుతోచని స్థితిలో ప్రాణాల మీదకు ఎందుకు తెచ్చుకోవాలని నిట్టూరుస్తూ సిజేరియన్ చేయండి అనడమే తరువాయి.. పది నిమిషాల్లోపే ఆపరేషన్ థియేటర్ నుంచి బిడ్డ ఏడ్పులు వినిపి స్తాయి. ఇలా వేల రూపాయల ఫీజులు దండుకుం టూ పేద ప్రజలతో ఆటలు ఆడుకుంటున్నారు.

2022-24 ఏడాదిల్లో పరిశీలిస్తే...

- జిల్లాలో మొత్తం ప్రసవాలు 49,258
- శస్త్ర చికిత్స ప్రసవాలు 37,252
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 13,686
- శస్త్రచికిత్స ప్రసవాలు 6861
- ప్రయివేటు ఆసుపత్రుల్లో ప్రసవాలు 35,543
- శస్త్రచికిత్స ప్రసవాలు 30,391

సిజేరియన్ ఎప్పుడు చేయాలి

- పుట్టబోయే బిడ్డ బరువు సాధారణంగా నాలుగు కిలోలలోపే ఉంటుంది. కానీ ఒక్కో పసికందు బరువు నాలుగు కిలోల కంటే ఎక్కువ ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ అవసరం ఉంటుంది.
- కొందరి మహిళల గర్భాశయ ముఖద్వారం సర్విక్స్ ప్లసెంట (మాయ) అనే పూర్తిగా కపివేసి ఉంటుంది. దీంతో రక్తస్రావం అధికంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితిని ప్లసెంటా ప్రీలియా అని అం టారు. ఇలాంటి పరిస్థితి సంభవిస్తే మాత్రం తల్లి ప్రాణాలు కూడా పోవచ్చు. ఈ సమస్యలు 3, 4 స్టేజీల్లో ఉంటుంది. వైద్యులు ఆ పరిస్థితులను గమ నించి సిజేరియన్ చేయాలి.
- గర్భశాయాలకు గతంలో శస్త్రచికిత్సలు జరి గి ఉంటే మాత్రం తప్పక సిజేరియన్ చేయాల్సి ఉం టుంది. ఇది కొద్ది మంది మహిళల్లోనే కనిపిస్తుంది. కొందరు మహిళల ఆరోగ్య స్థితి గతులపై కూడా సిజేరియన్ అనేది ఆధారపడి ఉంటుంది. గర్భిణికి బిపి, మధుమేహంలాంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉం టే మాత్రం కోత కోసి పాపను బయటికి తీయాల్సి ఉంటుంది.
- ఉమ్మ నీటి విషయంలో కూడా వైద్యులు ఆపరేషన్ చేయడానికి రెడీ అవుతారు. ఉమ్మనీరు చాలా తక్కువగా ఉందని తెలిస్తే మాత్రం వైద్యులు ఏ మాత్రం ఆలోచించకుండా శస్త్ర చికిత్స చేసి పసి గుడ్డును బయటికి తీయాల్సి ఉంటుంది.

25 నుంచి పశుగణన ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

అఖిలభారత పశుగణన దేశవ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 426 రెవెన్యూ గ్రామాల్లో ఇదివరకే గుర్తించిన 285 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వే చేపట్టనున్నారన్నారు. వీరికి పశుగణన మొబైల్ అప్లికేషన్ వినియోగించడంపై గత ఆగస్టు నెలలో నాలుగు రోజులపాటు సెన్సస్ మొబైల్ యాప్ వాడకం, ప్రతి ఇంటికి తిరిగి డేటా సేకరించడం, డేటాను పొందుపరచడం, సూపర్‌వైజర్లను సర్వేను ఎలా పర్యవేక్షించాలి అనే అంశాలపై అమలాపురంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ పశుగణన ను ఎన్యుమరేటర్లు ప్రతి గడపకు వెళ్లి ఏ ఒక్క పశువును వదలకుండా లెక్క పెట్టవలసిందిగా ఆదేశించా మని అన్నారు. ఈ డేటా ఆధారంగానే వివిధ నూతన పథకాలను పశుసంవర్ధక శాఖ రూపకల్పన చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లతో పాటు వీధి కుక్కలు, ఆంబోతులను కూడా లెక్కించనున్నారని కలెక్టర్ తెలిపారు. 2019లో జరిగిన 20వ పశు గణన ప్రకారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 75460 ఆవులు, 153542 గేదెలు, 25111 గొర్రెలు, 23518 మేకలు, 6268 పందులు, 57 లక్షల కోళ్లు ఉన్నాయని తెలిపారు. భారతదేశంలో 1912లో మొదలైన ఈ పశుగణన ప్రతి ఐదు సంవత్సరాలకు నిర్వహిస్తారని అన్నారు. పశు జనన మరణాలు మానవుల కంటే త్వరగా జరగడం, వ్యాపార నిమిత్తం పశువులను వివిధ ప్రదేశాలకు తరలించుట కారణంగా పశువుల గణాంకాలు త్వరగా మారిపోయే పరిస్థితి ఉన్న నేపథ్యంలో జనగణన మాదిరి పది సంవత్సరాలకు కాకుండా ప్రతి ఐదేళ్లకు ఈ సర్వే నిర్వహిస్తారన్నారు.

పంట రుణాల కల్పనపై వీడియో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

అమరావతి నుంచి 26 జిల్లాల కలెక్టర్లతో గురువారం రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల ప్రత్యేక కమిషనర్ బి.రాజశేఖర్ వ్యవసాయ, ఉద్యాన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కౌలుదార రైతాంగానికి పంట రుణాలు కల్పన, రైతులు స్వచ్ఛందంగా ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవడం అంశాలపై సమీక్షనిర్వహించారరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కౌలుదార రైతులకు ఆర్థిక, బీమా అక్షరాస్యతలను పెంపొందిస్తూ పంటల బీమా లబ్ధిని కౌలుదారు రైతులకు అందించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టాలని సూచించారు. వాలంటరీ ఇన్సూరెన్స్ వర్తిం పుతో పాటుగా, కౌలు రైతుల కు అండగా ఉండేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బ్యాంకర్ల సహకారంతో అవసరమైన పంటరుణాలు మంజూరు చేస్తామన్నారు కౌలు రైతులకు ఈ ఖరీఫ్ కాలానికి అందించాల్సిన పంట రుణాల మంజూరుకు జిల్లా యంత్రాంగాలు పాటు పడాలన్నారు. కౌలు దారు లకు రావలసిన లబ్ధిని చట్ట ప్రకారం చేకూర్చాలని ఇప్పటికీ కౌలుదారులకు పంట రుణాలు కల్పన జరగనిచో సిసిఎల్‌ఏ సాఫ్ట్వేర్ లో తనిఖీ చేసి అటువంటి వారందరికీ తక్షణమే పంట రుణా లను బ్యాంకర్ల సమ న్వయంతో కల్పించాలని ఆయన సూచించారు, పంటల నష్టాలు గణనకై గత ఏడు సంవత్సరాల క్రాఫ్ ఎక్స్పరిమెంట్ దిగుమతు లను పరిగణన లో తీసుకుని సరాసరిని గణించి ప్రస్తుత సీజన్లో పంటలు దెబ్బతిని ఎంత మేర పంట దిగుబడి వచ్చిందో పరిగణనలో తీసు కుని సరాసరి నుండి ఈ యొక్క దెబ్బతిన్న దిగుబడిని తగ్గించి మిగిలిన వ్యత్యాసా నికి గ్రామ, మండల, యూనిట్ గా రైతులకు బీమా పరిహారాలను చెల్లిస్తారన్నారరు. బీమా వర్తింపు నిమిత్తం కూడా కౌలుదార రైతులకు సిసిఆర్‌సి కార్డుల మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, సిపిఒ వెంకటేశ్వర్లు, వ్యవసాయ ఉద్యాన శాఖల సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

50 పనులకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు గ్రామ పరిధిలో ఉపాధి హామీ చట్టంలో 50 పనులు చేపట్టేందుకు ప్రజల నుంచి ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఎపిఒ రమేష్ బాబు తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ సుమారు రూ.45 లక్షల వ్యయంతో పంట కాలువల ఆధునీకరణ, తదితర పనులకు సంబంధించి ప్రతిపాదనలు స్వీకరించామన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. ఇక్కడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బాలికలపై జరుగుతున్న అకత్యాలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. విద్యార్థినిలు ఏ సమస్య వచ్చినా 100 లేదా 112 నంబర్లకు కాల్ చేస్తే, మేము తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హైస్కూల్ నుండి కాలేజ్ వరకు చదువుతున్న విద్యార్థినులపై ఎలాంటి వేధింపులు జరిగిన ఉపేక్షించమని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ద్రాక్షారామ పరిసర ప్రాంతాల్లో పోలీస్ బందం ఎప్పుడూ గస్తీలో ఉంటుందని. ఎక్కడైనా, ఎవరైన ఇబ్బంది పెడితే, వారికి సరైన శిక్ష పడేంత వరకు కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. గ్రామ పెద్దలు నామ వెంకన్న బాబు, కర్ర నాగేశ్వరరావు లాంటి ప్రతినిధులు, నాలుగు గంటల పాఠశాల సమయానికి పోలీస్ పికెటింగ్ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ పికెటింగ్ తోపాటు మా బందం తరచూ పర్యవేక్షణ చేస్తుంది. పాఠశాలకు సంబంధం లేని ఎవరు వచ్చినా, ప్రధానోపాధ్యాయ అనుమతి లేకుండా వారిపై చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్. రత్న పద్మావతి, జిల్లా సైన్స్ అధికారి గిరిజాల విఎస్.సుబ్రహ్మణ్యం, ఆంగ్ల ఉపాధ్యాయులు ఆరవ విశ్వేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు పసుపులేటి మెహర్ సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు తోట నాగమణి, పోలీసులు ప్రియాంక దుర్గ తదితరులు పాల్గొన్నారు.


అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ లక్ష్మణ్

ఎంఆర్‌పిఎస్ సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్


ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నవంబరు 2న నిర్వహించే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సవరపు బైరవమూర్తి మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం అమలాపురం మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామం కమ్యూనిటీ హాలు లో బైరవమూర్తి అధ్యక్షతన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి నూటుకుర్తి సత్యనారాయణ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుమార్తి భాస్కర మాదిగ, అమలాపురం నియోజకవర్గ అధ్యక్షులు మంద రామకృష్ణ మాదిగ, జిల్లా కోశాధికారి ఖండవల్లి ఎలియా, వివిధ మండలాల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు చెట్ల దుర్గారావు, వుందుర్తి కిషోర్, మొమ్మిడివరపు విక్రమ్, ఇతకోట బుజ్జి, ఉండ్రాజువరపు కృష్ణమూర్తి, కన్నె పాముల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర 33/11కెవి సబ్ స్టేషన్ లో మరామ్మతులు, మెయింటినెన్స్, కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఎడ్యుకేటివ్ ఇంజనీర్ కె రత్నాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కపిలేశ్వరపురం మండలం సబ్ స్టేషన్ పరిధిలోని టేకి ,నల్లూరు, కపిలేశ్వరపురం, అంగర, మాచర, మాచరమట్లు, శ్రీరామపురం, కాలేరు, సుభద్రాపురం, వెదురుమూడి, నిడసనమెట్ట, వల్లూరు, వడ్లమూరు, అచ్యుతాపురం, నేలటూరు, గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.


పాల్గొన్న శివకోడు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఆకట్టుకున్న విద్యార్థుల 'ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు మండలం శివకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పాఠశాలలోని విద్యార్థులచే వరల్డ్ కల్చరల్ ఫుడ్ ఫెస్ట్, విద్యార్థులచే ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభ ను చాటారు. 8,9,10 తరగతి విద్యార్థులు వివిధ రకాల వంటలతో ఉపాద్యాయులను అబ్బుర పరిచారు. సుమారు 20 రకాల సాంప్రదాయ వంటకాలతో ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నయినాల శ్రీనివాస్‌రావు విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సత్యవాడ సుబ్బలక్ష్మి, మట్టపర్తి నరసింహారావు విద్యార్థులచే ఫుడ్ ఫెస్ట్ ను నిర్వహిం చారు. కార్యక్రమంలో జోగేశ్వరరావు, గోపి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,సిబ్బంది పాల్గొన్నారు.

ఎపి టిడ్కో చైర్మన్ అజయ్‌కు అభినందనలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎపి టిడ్కో చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వేములపాటి అజయ్‌ని గురువారం ఆయన కార్యాలయంలో అమలాపురం జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో అమలాపురం నియోజకవర్గ జనసేన నాయకులు నల్లా శ్రీధర్, లింగోలు పండు, వీర మహిళ నాగమానస తదితరులు ఉన్నారు.



ఎపి టిడ్కో చైర్మన్ అజయ్‌కు అభినందనలు తెలుపుతున్న జనసేన నాయకులు

ఒఎన్‌జిసి హామీల అమలు కోసం ఆందోళన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం


ఒ ఎన్ జి సి గ్రామంలో అర్హులైన వారికి మరుగుదొడ్లు గ్రామాభివద్ధి చేస్తామంటూ గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చలేదంటూ ఉప్పలగుప్తం పంచాయతీ ఏటి మెరక గ్రామస్తులు ఆందోళనకు దిగారు.తమ గ్రామంలో ఒఎన్‌జిసి కార్యకలాపాల వల్ల నష్టపోయామని తమకు మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు గ్రామాభివద్ధికి సహకరించాలంటూ గతంలో ఆందోళన నిర్వహించగా గ్రామస్తులకు గ్రామాభివద్ధికి రూ.23.5 లక్షలు అందిస్తామని ఒ ఎన్ జి సి అధికారులు హామీ ఇచ్చారు.అయితే ఇచ్చిన హామీ సక్రమంగా నిర్వహించలేదంటూ గత రెండు రోజులుగా ఏటిమెరక ఒ ఎన్‌జిసి డ్రిల్ సైట్ నుంచి వాహనాలు బయటకు వెళ్లకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు.దీంతో గురువారం స్థానిక సర్పంచ్ సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, తహశీల్దార్ విఎస్ దివాకర్, ఎస్ఐ సిహెచ్.రాజేష్, ఒ ఎన్ జి సి అధికారులు శ్యామ్‌నాథ్, కిషోర్, విఆర్ఒ నూర్ అహ్మద్ అలీషా లు ఆందోళనకారుల వద్దకు వచ్చి చర్చలు జరిపారు. ఆందోళనకారులతో చర్చలు జరిపిన అధికారులు స్థానిక సర్పంచ్ చిన్నవరాజు సమక్షంలో సమస్యలను 20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.


ఆందోళనకారులతో చర్చలు జరుపుతున్న తహశీల్దార్ దివాకర్, అధికారులు

సూరిబాబురాజుకు ఎంపీ హరీష్ పరామర్శ

ప్రజాశక్తి- ఐ.పోలవరం

టిడిపి సీనియర్ నాయకులు సాగి రాజు సూరిబాబు రాజు, ఆయన తండ్రి సాగిరాజు వెంకట సత్య నారాయణ రాజును గురువారం ఎంపీగంటి హరీష్ మాధుర్ ఐ.పోల వరం గ్రామం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఇటీవల సూరిబాబు మాతృమూర్తి లక్ష్మి కాంతమ్మ మరణించారు. ఈ సంద ర్భంగా ఎంపీ హరీష్‌తో పాటు మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద, తదితరులు లక్ష్మి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాకర్లపూడి రాజేష్, శివ ఉంగరాల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు..


సూరిబాబురాజు,తండ్రి వెంకట సత్యనారాయణ రాజును పరామర్శిస్తున్న ఎంపీ హరీష్

కార్టూ'నిజం'



యోగ నారసింహ అలంకారంలో వెంకన్న

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న యోగ నారసింహ అలంకారంలో యాత్రికుల దర్శనమిచ్చారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు గురువారం వైభవంగా జరిగాయి. యోగ నారాసింహ అలంకరణలో యాత్రికులకు దర్శనమిచ్చారు. ఉదయం పండితులు ఖండవల్లి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అష్ట కళశారాధన, మహా స్నపనము, తిరుప్పావడ సేవ, ప్రధాన హోమాలు, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు యాత్రికులను అలరించాయి. ఆలయ డిసి నల్లం చక్రధర రావు దంపతులు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు దంపతులు, లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 8 గంటలకు యోగనారసింహ అలంకరణతో సింహవాహన సేవ జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాడవీధులలో విహరించారు. వాహన సేవ కార్యక్రమంలో పాల్గొనేందుకు యాత్రికులు క్యూ కట్టడంతో ఆలయ మాడవీధులు కిక్కిరిసిపోయాయి.


సింహవాహనంపై యాత్రికులకు దర్శనమిచ్చిన వెంకన్న

రీ సర్వేలతో భూ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభలతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ విఎస్.దివాకర్ కోరారు. గురువారం విలసవిల్లి పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ సలాది ఊర్మిళదేవి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గతంలో నిర్వహించిన రీ సర్వేలో ఏమైనా పొరపాటు జరిగితే సరిదిద్దుకునే అవకాశం కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ విఆర్ఒ కె.వెంకట రమణ,సర్వేయర్లు పాల్గొన్నారు.


సర్పంచ్,తహశీల్దార్‌లకు అర్జీలు అందజేస్తున్న రైతులు

నెట్ బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని మెర్లపాలెం జెడ్‌పి హైస్కూల్‌కి చెందిన ఏడుగురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. శ్రీకాంత్ తెలిపారు . రంకిరెడ్డి కళ్యాణి రేవతి, చింతల అనూష, పెదగోపు బాల సురేష్ అనిల్ కుమార్ అండర్-17 విభాగంలో ఎంపిక కాగా అండర్-14 విభాగంలో బందెల లక్ష్మీపతి, తోట మహాలక్ష్మీ , చిన్నం దుర్గా లావణ్య స్టాండ్ బై అండర్-19 విభాగంలో బొలిశెట్టి ఇందు ఎంపిక అయ్యారని తెలిపారు. విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మెర్ల రాము, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ నాగరాజు పలువురు గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - అల్లవరం

గోడి తిప్ప పంచాయతీ గోపాలంకలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ చిట్నీడి శ్రీదేవి ఆధ్వర్యంలో అమలాపురం ఎంఎల్‌ఎ ఆనందరావు గురువారం శంకుస్థాపన చేశారు. కార్య క్రమంలో ఎంపిడిఒ కృష్ణమోహన్, జనసేన పార్టీ నాయకులు కల్వ కోల్లు తాతాజీ , కంకిపాటి వీరబాబు, లింగోలు పండు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ పనుల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జాతీయ రహదారి-216, కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ పెండింగ్ కేసులు, అభ్యంతరాలు, క్లెయిమ్స్ సర్వే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పనుల పునరుద్ధరణకు చర్యలు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికా రులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరే ట్లో జిల్లా జాయింట్ కలె క్టర్ టి.నిషాంతి స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కె.మాధవి భూసేకరణ అధికారులతో సమావేశం నిర్వహించి పలు పెండింగ్ అంశాలైన కోర్టు కేసులు కోల్పోతు న్న భూములు కట్టడాలకు సంబంధించి నిర్వాసితుల నుంచి వచ్చిన అభ్యంతరాలు పరిష్కార స్థితిగతులపై అధికారులతో సమీక్షించి వివిధ సమస్యల పరిష్కా రానికి గడువులు విధించి ఆయా గడువుల నాటికి సమస్యలను పరిష్కరిం చాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కోనసీ మ ప్రాంత అభివద్ధికి ప్రధానమైన జాతీయ రహదారి, రైల్వే లైన్ ఏర్పాటుకు స్థానిక ప్రజానీకం కూడా తమ వంతు సహకారం అందించి అభివద్ధిలో భాగస్వా ములు కావాలని కోరారు. నిర్వాసితుల నుండి వచ్చిన అభ్యంతరాలను అధికారులు సామరస్య పూర్వక వాతావరణంలో శాంతియుతంగా చర్చించి పరిష్కరిస్తూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా రైల్వేలైన్ భూసేకరణ ప్రక్రియ కొరకు బందాలను రెవెన్యూ, రైల్వే, సర్వే తదితర శాఖలతో నియ మించి సేకరించిన వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో నింపి సమ ర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కె.మాధవి, భూసేకరణ సిబ్బంది ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని కోరంగి పోలీసులు తెలిపారు. కోరంగిలో ఆర్టిసి బస్సు ఎక్కి యానాం వరకు టికెట్ తీసుకున్న ఈ వ్యక్తి, నీలపల్లి వచ్చేసరికి అస్వస్థతకు గురయ్యాడు. తోటి ప్రయాణికులు వెంటనే 108కు సమాచారం ఇచ్చి తాళ్లరేవు సిహెచ్‌సికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఆయన సమాచారం తెలిసినవారు కోరంగి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గంలో నాటు సారా మాఫియాపై నిఘా పెట్టామని ఎక్సైజ్ సిఐ పి.శివప్రసాద్ తెలిపారు. నాటు సారా తయారు చేసినా, అమ్మకాలు నిర్వహించినా కేసులు తప్పవన్నారు. ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో గురువారం ఉదయం ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించి 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వంశీరామ్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్, కానిస్టేబుళ్లు కిరణ్ పాండే, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం - రాజమహేంద్రవరం ఎడిబి రోడ్డు సూరంపాలెం సమీపంలో ఎదురుఎదురుగా వస్తున్న ఆటోలు ఢీకొట్టుకున్నాయి. అదే సమయంలో ఆటో వెనకనే వస్తున్న మరో ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ఆటో తిరగబడటంతో ముగ్గురు గాయాలపాలయ్యారు. గాయపడిన ముగ్గురిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి - కొత్తపేట

దీపావళి పండుగ సందర్భంగా కొత్తపేట డివిజన్ పరిధిలో గురువారం ఆర్‌డిఒ శ్రీకర్ తహశీల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, అగ్నిమాపక అధికార్లు మరియు లేబర్ డిపార్ట్మెంట్ అధికార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోవు దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా బాణసంచా దుకాణాలు, షాపుల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవలెనని మరియు మండల త్రిసభ్య కమిటీ సభ్యులు గుర్తించిన ప్రదేశాలల్లో మాత్రమే అమ్మకాలు చేయాలని సూచనలు చేశారు. మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు వారి సంబందిత మండలాల్లో ఎటువంటి అనధికార నిల్వలు లేకుండా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవలెనని ఆర్‌డిఒ ఆదేశించారు.

రామసూర్యనారాయణ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - అల్లవరం

కొమరగిరిపట్నంలో ఇటీవల అనారోగ్యంతో బొంతు రామసూర్యనారాయణ మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ గురువారం ప్రమర్శించారు. ఈ సంద్భంగా రామసూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొంతు సత్యనారాయణ, బాబురావు, ఉందుర్తి ప్రసాద్ పాల్గొని వారి కుమారులు సురేష్, రమేష్, నాని పాల్గొన్నారు .


మహిళా ఉద్యోగుల సంఘం సమావేశం

ప్రతీ జిల్లాలో మహిళా ఉద్యోగుల విభాగం ఏర్పాటు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రతి జిల్లాలోనూ మహిళా ఉద్యోగుల విభాగం ఏర్పాటు చేస్తామని మహిళా ఉద్యోగుల జేఏసీ నాయకులు తెలిపారు. జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అమరావతి మహిళా విభాగం సమావేశం గురువారం జరిగింది. ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర మహిళా విభాగం చైర్ పర్సన్ పి.లక్ష్మి, సెక్రటరీ సునీత ముఖ్య అతిథులుగా మాట్లాడారు. కార్యక్రమం లో శారద, అనురాధ, సెక్రటరీ లు సుజాత, పద్మావతి,ప్రియాంక, శైలజ, నాయకులు నాగసుబ్బారెడ్డి, అన్నీ డిపార్టుమెంట్ల మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

ఈశ్వరికి పలువురి అభినందన

ప్రజాశక్తి -ఐ.పోలవరం

ఎపి స్టేట్ సివిల్ సప్లయిస్ డైరెక్టర్‌గా కడలి ఈశ్వరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆమెను కాకినాడలోని నివాసంలో మురమళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ విత్తనాల సత్యమూర్తి, ఆయన స్నేహితులు మర్యాద పూర్వకంగా ఆయన కలిసి అభినందనలు తెలిపారు .

ఓచర్ పెయిడ్ ఉద్యోగులకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - యానాం

ప్రజా పనుల శాఖలో ఓచర్ పెయిడ్ ఉద్యోగులుకు సిఐటియు మద్దతు తెలిపింది. తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు చేపట్టిన ఆందోళన గురువారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, నాయకులు ఇళ్ల వాసు వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలను రూ.18 వేలు చేస్తామనిసీఎం రంగస్వామి హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో కర్రి నాగబాబు, కలిదిండి అచ్యుత రామరాజు తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ బండారు, ఎంఎల్‌సి భూమిరెడ్డి తదితరులు


పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకం : ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి - కొత్తపేట

పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో కూటమి విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎల్‌సి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్‌సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, రెడ్డి అనంతకుమారి, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్‌లతో కలసి సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, అయినవిల్లి సత్తిబాబు, పాలూరి సత్యానందం, ముత్యాల బాబ్జి,గుత్తుల పట్టాభి రామయ్య, మెర్ల గోపాల స్వామి, కంఠంశెట్టి చంటి పాల్గొన్నారు.

26 నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

ఈ నెల 26వ తేదీ నుంచి టిడిపి సభ్యత్వ నమోదును చేపడుతున్నామని, దీనికి పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రవతి కాపు కళ్యాణ మండపంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సత్యానందరావు, వాసురెడ్డి రాంబాబు, కెవి.సత్యనారాయణ రెడ్డి, చిలువూరి సతీష్ రాజు హాజరయ్యారు. సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. పార్టీ సభ్యత్వ రుసుము ఎప్పటిలాగే రూ.100 ఉంటుందన్నారు. సభ్యత్వం చేయించుకుంటే రూ.5లక్షల ప్రమాద భీమా వస్తుందని తెలిపారు. అలాగే కార్యకర్త సాధారణ మరణానికి గురైతే రూ.10వేలు, మట్టి ఖర్చులు చెల్లిస్తారన్నారు. సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, గుత్తుల పట్టాభి రామయ్య, మెర్ల గోపాలం, పల్లి భీమరావు, యల్లమెల్లి జగన్మోహన్, వాసంశెట్టి సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.


కొత్తపేట ఆర్‌డిఒ వినతి పత్రాన్ని అందిస్తున్న డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు

రాజీవ్ విగ్రహాన్ని యథాస్థానంలో పెట్టాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు సెంటర్‌లో బస్టాండ్ వద్ద గల ఉన్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించిన ప్రాంతాన్ని డిసిసి అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు గురువారం పార్టీ శ్రేణులతో పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పార్టీ అనుమతి గానీ, పంచాయతీ అనుమతి గానీ లేకుండా అభయాంజనేయ స్వామి విగ్రహ కమిటీ షిరా రవి, కాండ్రేగుల గోపాలకష్ణ, అందే వెంకట ముక్తేశ్వరరావు, జల్లి శ్రీనివాసరావు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి డ్రెయినేజీ పక్కన పడేసినా పంచాయతీ పట్టించుకోలేదన్నారు. దానిని పరిశీలించి విగ్రహాన్ని యధా స్థానంలో పెట్టించాలని కోరుతూ కొత్తపేట ఆర్‌డిఒ శ్రీఖర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి శ్రీనివాస్, రౌతు ఈశ్వరరావు, మాచవరపు శ్రీమన్నారాయణ, బొంతు రాజేంద్రప్రసాద్, కొండేటి వెంకటేశ్వరరావు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.


టైక్వాండో పోటీలలో బంగారం పతకం అందుకుంటున్న భార్గవి శ్రీకళ

క్రీడాకారులు నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

క్రీడాకారులు నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటే జాతీయ స్థాయిలో రాణించొచ్చని ఎస్ఐ కె.చిరంజీవి అన్నారు. ఈనెల 23న ఎఎస్‌డి మహిళా కళాశాలలో నిర్వహించిన ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో తైక్వాండో పోటీల్లో మహిళా విభాగంలో బంగారు పతకం సాధించిన నందంపూడికి చెందిన పి.భార్గవిశ్రీకళను ఎస్ఐ చిరంజీవి, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు,మోకా ప్రకాష్, హెచ్‌ఎం కె. సాయిరాం తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటి ఆదిలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ పి.త్రిమూర్తులు, వైస్ చైర్మన్ బండారు అమ్మాజీ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం దేవీ సెంటర్‌లోని దుర్గాదేవి ఆలయం వద్ద గురువారం అన్నదానం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి వైద్యులు కూళ్ల శ్రీనివాసు దంపతులు ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు. ఈ అన్న సమారాధనలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి వచ్చిన యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాలు, పండ్లు అందజేత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక భవిత ప్రత్యేక అవసరాలు గల పాఠశాల విద్యార్థులకు గురువారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు సత్యనారాయణ పాలు, పండ్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను విద్యపై ఆసక్తి పెంపొందించే విధంగా దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని వెన్నెల మృతదేహానికి పంచనామా

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యార్థి చెక్కపల్లి వెన్నెల మృతదేహానికి గురువారం పంచనామా నిర్వహించారు. ఈనెల 18న వెన్నెల మరణించింది. మృతదేహాన్ని నది పరివాహక ప్రాంతంలో పూడిపెట్టారు. తండ్రి ఫిర్యాదు మేరకు గురువారం సాయంత్రం పంచనామా నిర్వహించారు. ఎస్ఐ ఎం అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని మడికి శివారు చిలకలపాడుకు చెందిన చెక్కపల్లి బాబి ద్వితీయ కుమార్తె వెన్నెల షిరిడి సాయి స్కూల్లో పదవ తరగతి చదువుతూ యాజమాన్యం ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మృతదేహానికి ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాము ఆధ్వర్యంలో మండల మేజిస్ట్రేట్ కెజె.ప్రకాష్ బాబు సమక్షంలో గురువారం సాయంత్రం ప్రభుత్వ వైద్యులు పంచినామా చేసారన్నారు. కేసు దర్యాప్తులో ఉందని పూర్తి వివరాలు సేకరించిన వెంటనే వెల్లడిస్తామన్నారు.


పంచానామా నిర్వహిస్తున్న అధికారులు

వెన్నెల మృతిపై దర్యాప్తు చేయాలని డిమాండ్

విద్యార్థిని చెక్కపల్లి వెన్నెల ఆత్మహత్యపై దర్యాప్తు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ షిరిడి సాయి విద్యానికేతన్ యాజమాన్యం వేధింపుల వల్లే విద్యార్థిని వెన్నెల ఆత్మహత్య చేసుకున్నదన్న ఘటనపై పిడిఎస్‌యు నాయకులు పూర్తి స్థాయిలో విచారించారన్నారు. పాఠశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులపై వేధింపుల ఆపాలని, వెన్నెల కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు చేయాలని ఇటువంటి ఘటనలు విద్యాసంస్థల్లో జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆత్మహత్యలు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బివి.లంక వాసుల ర్యాలీ

మండలంలోని మడికి శివారు చిలకలపాడుకు చెందిన చెక్కపల్లి బాబి ద్వితీయ కుమార్తె వెన్నెల ఆత్మహత్యపై తండ్రి ఆవేదన మేరకు స్పందించిన బడుగువానిలంక వాసులు వెన్నెలకు న్యాయం జరగాలని కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - రాజోలు

గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. గురువారం రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ల ప్రసన్న కుమార్ అధ్యక్షతన రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదునూరి గోపాలకష్ణ రాజు, చెల్లింగి త్రిమూర్తులు, దేశినీడి భాస్కర్,అల్లూరి మధురాజు, చిలపాటి శ్రీధర్,తోటే ప్రతాప్,దీపాటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్‌లో ప్రశాంతి ప్రతిభ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రన్నింగ్‌లో భీమనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్-14 విభాగంలో భీమనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని రాకుర్తి సిరి సత్య ప్రశాంతి 400 మీటర్ల పరుగుపందంలో 3వ స్థానంలో, 600 మీటర్ల పరుగు పందెంలో 4వ స్థానంలో నిలిచింది. విద్యార్థినిని గురువారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసిలు దేశంశెట్టి నాగరత్నకుమారి, నాగులపల్లి శేష వేణి, ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న, వైస్ చైర్మన్ పెయ్యల శ్రీలక్ష్మి, పాఠశాల స్థలదాత శిరంగు సత్తిరాజు(బాబు),హెచ్ఎం,ఎన్. సత్యనారాయణ తదితరులు అభినందించారు.


సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

కుటుంబాలకు అండగా యుటిఎఫ్ సంక్షేమ నిధి : ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - మామిడికుదురు

యుటిఎఫ్ సంక్షేమ నిధి ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి)పేర్కొన్నారు. పి.గన్నవరం మండలం హైస్కూల్లో హిందీ పండిత్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మతి చెందిన యనమండ్ర అన్నపూర్ణ సంస్మరణ సభ పి.గన్నవరం హైస్కూల్ ఆవరణలో గురువారం జరిగింది. అన్నపూర్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యుటిఎఫ్ కుటుంబ సంక్షేమం ద్వారా మంజూరైన రూ.మూడు లక్షల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంస్మరణ సభలో ఎంఇఒ కోన హెలీనా, యుటిఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండల విద్యుత్ ఉప కేంద్రం 33/11 కెవి ఫీడర్ పరిధిలో మరమ్మతులు మరియు ట్రీ కట్టింగ్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అన్ని ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ముమ్మిడివరం టౌన్ ఫీడర్ పరిధిలో టౌన్ మరియు అగ్రహారం అలాగే రూరల్ పరిధిలో ఠానేల్లంక, లంక ఆఫ్ ఠానేలంక, గురజాపు లంక, కొత్తలంక, చిన కొత్తలంక, మర్లపాలెం, క్రరివానిరేవు, వడ్డీగూడెం, వరగలంక, గేదెల్లంక, గాడిలంక, కోమానపల్లి మరియు అన్నంపల్లి తదితర గ్రామాల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. **రామచంద్రపురం:** శుక్రవారం ఉదయం 8 గం టల నుండి 1 గంటలకు వరకు మరమ్మతుల నిమిత్తం విద్యుత్తును నిలుపుదల చేస్తామని ఆ శాఖ ఇఇ కె.రత్నాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్లసావరం, తాటిపల్లి కాపవరం , దాక్షారామ టౌన్, వెల్ల, వెంకటయ్యపాలెం అన్నయ్య పేట, వేగయ్యమపేట, తాళ్లపాలెం, పెద్ద తాళ్లపాలెం, ఏరుపల్లి కాపవరం తాడేపల్లి, ఆదివారపుపేట , ఉండూరు, భీమక్రోస పాలెం,రామచంద్రపురం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.

రోగులకు ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండాలి : ఎంఎల్ఎ ఆనందరావు

ప్రజాశక్తి- అల్లవరం

రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలిని అమలాపురం ఎంఎల్ఎ ఆనందరావు అన్నారు. బెండమూర్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్, ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు అధ్యక్షత గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలని, 24 గంటలు సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూ వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలి అని హాస్పిటల్ సిబ్బందికి సూచించారు. హాస్పిటల్ అభివద్ధి కోసం కమిటీ సభ్యులు ఆమోదంతో హెచ్‌డిఎస్ నిధులు ఖర్చుచేయటకు ఆమోదించారు. హాస్పిటల్‌కు కావలిసిన కంప్యూటర్లు , ఇతర పరికరాలు సమకూరిస్తానని ఎంఎల్ఎ తెలియజేయడంతో ఆయనకు అభివద్ధి కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేసినారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కష్ణమోహన్, డిహెచ్ఎస్ కమిటీ కన్వీనర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, జెడ్‌పిటిసి సభ్యులు కొనుకు గౌతమి, సర్పంచ్ బర్రె సీతారత్నం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


సమావేశం లో పాల్గొన్న ఎంఎల్ఎ ఆనందరావు

రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని నిడసనమెట్ట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పుట్టపూడి పవన్ అధ్యక్షతన జరిగిన సభలో తహశీల్దార్ పి.చిన్నారావు పాల్గొని మాట్లాడారు . రీ సర్వేలో పొరపాట్లను సరిదిద్దేందుకే ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభ నిర్వహిస్తోందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .అనంతరం వివిధ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ అబ్బు రెవెన్యూ అధికారులు, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది ,రైతులు తదితరులు, పాల్గొన్నారు.

అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ పి.సునీల్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని దానిని పొందేందుకు 18 సంవత్సరాలు వయసు పైబడిన ప్రతి ఒక్కరు ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు. 2025 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటు నమోదుకు అర్హులని ఆయన తెలిపారు. అనంతం కళాశాలలో విద్యార్థులకు ఫారం 6 పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. రవి, కరెస్పాండెంట్ ఎం.నాగరాజు, విఆర్‌ఒలు వెంకటేశ్వర రావు, పులుగు ప్రసాద్, మహిళా కార్యదర్శి విజయ లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్

రూ.3.90 కోట్ల పనులకు ఆమోదం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణ మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్ పర్సన్ గాద%శీ%శెట్టి శ్రీదేవి అధ్యక్షతన గురువారం జరిగింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో మూడు రూ.3.90కోట్లతో అభివద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం జీరో అవర్ లో మున్సిపల్ చీఫ్ విప్ వాడ్రేవు సాయి ప్రసాద్ పట్టణంలోని పలు సమస్యలను కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతాలైన కత్తివెంటి కళాశాల వద్ద మున్సిపల్ కార్యాలయం వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించాలని అవసరం ఎంతైనా ఉందని కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. అపరిశుభ్రంగా చెత్తాచెదారం పేరుకు పోయి, గడ్డి మొక్కలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయి క్రీడా మైదానం అపరిశుభ్రంగా ఉందని నాలుగు నెలలుగా ఎవరుపట్టించుకోవట్లేదు అని విమర్శించారు. క్రీడాకారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారని కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు తక్షణమే పరిశుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ క్రీడా మైదానం దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. వెంటనే దేవాదాయశాఖకు లేఖ రాసి క్రీడా మైదానాన్ని పరిశుభ్రం చేయించవలసిందిగా కౌన్సిలర్ సాయి ప్రసాద్ డిమాండ్ చేశారు. వెల్ల వాటర్ వర్క్స్ ప్రాజెక్ట్ కి నెలకి రూ.5 లక్షలు మున్సిపల్ కార్యాలయానికి రూ.3 లక్ష లు కరెంట్ బిల్లు కడుతున్నామన్నారు. సోలార్ విద్యుత్ ని ఏర్పాటు చేస్తే సంవత్సరానికి కోటి రూపాయలు మున్సిపాలిటీకి మిగులుతుందని ఆయన తెలిపారు. మెయిన్ రోడ్డు పై ఉన్న సెంట్రల్ లైటింగ్ కి జాతీయ జెండాను పోలిన రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కోరారు. పట్టణానికి స్వాగత ద్వారాలు నిర్మించడానికి గత కౌన్సిల్లో తీర్మానం కూడా జరిగిందని ఆ తీర్మానాన్ని అమలు చేసి పట్టణానికి శోభను కలిగి చేసే విధంగా స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కమిషనర్ అయ్యప్ప నాయుడు. చైర్ పర్సన్ ఇద్దరూ కూడా వీటిపై స్పందించి తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో వైస్ చైర్పర్సన్ పాలమూరు శివాజీ తొలుత 27వ కౌన్సిలర్ కట్ట శ్రీరాములు మరణించిన సందర్భంగా నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు కౌన్సిల్ మౌనం పాటించింది. ఈ సమావేశంలో లో కౌన్సిలర్లు, డి ఈ రవీంద్ర, మేనేజర్ నరసింహమూర్తి, ఆర్వో రాధాకష్ణ కష్ణ, టి పి ఓ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.


కౌన్సిల్ అత్యవసర సమావేశం మౌనం పాటిస్తున్న సభ్యులు